

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

గురువారం, 23 మే 2024







## జనసేన వీర మహిళల పోరాట స్ఫూర్తికి ధన్యవాదాలు

శతఘ్ని న్యూస్: మే 13న జరిగిన ఎన్నికల్లో జనసేన పార్టీ గెలుపు కోసం క్షేత్ర స్థాయిలో ఇంటింటికీ వెళ్ళి ఎన్నికల ప్రచారం చేసిన జనసేన వీర మహిళల సేవలు మరువలేనివి. సమాజంలో మార్పు రావాలంటే ముందు మహిళల్లో రాజకీయ చైతన్యం రావాలి అనేది జనసేన బలంగా నమ్మే సిద్ధాంతం. అందుకే పోరాటానికి ప్రతిరూపమైన వీర నారీ ఝాన్సీ లక్ష్మీబాయి గారి స్ఫూర్తితో వీర మహిళ విభాగం ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చి మండుటెండను లెక్కచేయకుండా పిఠాపురంలో నా తరపున ఆడపడుచులు చేసిన ప్రచారం, అందించిన తోడ్పాటుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో ప్రతీ ఒక్కరినీ గుర్తించే భాధ్యత జనసేన తీసుకుంటుంది, వారిని బలమైన మహిళా నాయకులుగా తీర్చిదిద్దే బాధ్యత జనసేన తీసుకుంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

* శ్రీమతి డి.కె.చైతన్యకి అభినందనలు

ఇటీవలే పార్టీలో చేరిన శ్రీ డి.కె.ఆదికేశవులు నాయుడు గారి మనుమరాలు, శ్రీమతి డి.కె.చైతన్య స్వచ్ఛందంగా పిఠాపురం వచ్చి నెల రోజుల పాటు ప్రచారం చేపట్టిన తీరు అభినందనీయం. పార్టీ విజయం కోసం కష్టపడిన శ్రీమతి చైతన్యకు ధన్యవాదాలు.



## శ్రీ రవణం స్వామి నాయుడుకి హృదయపూర్వక ధన్యవాదాలు

శతఘ్ని న్యూస్: మే 13న జరిగిన ఎన్నికల్లో జనసేన పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటించడమే కాకుండా ప్రత్యక్షంగా వచ్చి నేను పోటీ చేసిన పిఠాపురం నియోజకవర్గంతోపాటుగా జనసేన పోటీ చేసిన అన్ని నియోజకవర్గాలలో ప్రచారం చేపట్టి, అండగా నిలిచిన అఖిల భారత చిరంజీవి యువత అధ్యక్షులు శ్రీ రవణం స్వామి నాయుడుకి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అన్నయ్య, మెగాస్టార్ చిరంజీవి గారి అభిమాన సంఘంగా మొదలై సమాజ సేవలో నిరంతరం భాగం అవుతూ వచ్చిన అఖిల భారత చిరంజీవి యువత నేడు రాష్ట్ర భవిష్యత్తు కోసం ముందుకు వచ్చి మద్దతు ఇవ్వడం ఆహ్వానించదగ్గ పరిణామం. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అండగా నిలిచిన అఖిల భారత చిరంజీవి యువత సభ్యులు అందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.






## ఏపీ సి.ఎస్ జవహర్ రెడ్డిని తక్షణమే బదిలీ చేయాలి: కిరణ్ రాయల్

శతఘ్ని న్యూస్: తిరుపతి, వైసిపి కార్యకర్తగా దిగజారి పనిచేస్తున్న ఏపీ సి.ఎస్ జవహర్ రెడ్డిని వెంటనే బదిలీ చేయాలని జనసేన పార్టీ తిరుపతి నియోజకవర్గ ఇంచార్జి కిరణ్ రాయల్ డిమాండ్ చేశారు. తిరుపతి ప్రెస్క్లబ్లో బుధవారం మీడియా ముందు జనసేన నాయకులు ఆకేపాటి సుభాషిని, సుమన్ బాబు, మునస్వామి, పార్థు, కిషోర్, ఆది, భాను లతో కలిసి కిరణ్ మాట్లాడుతూ.. ఉమ్మడి పార్టీల కూటమి అధికారంలోకి రావాలని, విదేశాల నుండి సైతం ఏపికి వచ్చి ఆంధ్రులు ఓట్లు వేశారని ఓటర్లను కొనియాడారు. జవహర్ రెడ్డి ఉన్నాడన్న ధైర్యంతో వైకాపా రౌడీ మూకలు ఈవీఎంలను బద్దలు కొట్టడానికి ప్రయత్నించారని ఆరోపించారు. జవహర్ రెడ్డి వ్యవహారంపై ఢిల్లీలోని చీఫ్ ఎలక్షన్ కమిషన్ కు లెటర్ రాసామన్నారు. అలాగే పోస్ట్ ద్వారా కూడా ఢిల్లీలోని ఈసీ కి అందేలా పంపామన్నారు. 43 వేల కు పైగా పోలింగ్ బూత్ లు రాష్ట్రంలో ఉంటే అందులో 34 వేల పోలింగ్ బూత్ లకు సీసీ కెమెరాలు పెట్టి పోలింగ్ నిర్వహించారని, దీనిని బట్టి చూస్తే రాష్ట్రంలో దొంగ ఓట్ల వ్యవహార ప్లానింగ్ పరిస్థితి ఎలా ఉంటుందో ప్రజలు గ్రహించాలన్నారు. ఈవీఎంల తారుమారు లాంటివి జరిగితే నిజమైన ఓటర్లు వేసిన ఓట్లకు ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రగిరి ఘటనలో సరిగా లేదని నిందితులను వదిలేసి వేరొకరిని అరెస్టు చేయటం ఏంటని విమర్శించారు. జవహర్ రెడ్డి సిఎస్ గా కొనసాగితే కౌంటింగ్ లెక్కలు తారుమారయ్యే అవకాశం కచ్చితంగా ఉందని, ఆయన రహస్యంగా వైజాగ్ కు వెళ్లి వైసిపి సభలను పర్యవేక్షించడం ఏంటని, ఆయన ప్రభుత్వానికి చీఫ్ సెక్రటరీనా లేక వైసీపీకి చీఫ్ సెక్రటరీనా అని ప్రశ్నించారు. తక్షణమే ఏపీ సి.ఎస్ జవహర్ రెడ్డిని బదిలీ చేయాలని డిమాండ్ చేశారు.




## అయితాబత్తుల ఆనందరావుని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్:అమలాపురం, గొల్లవిల్లి పంచాయతీకి చెందిన తెలుగుదేశం-జనసేన కార్యకర్తలు అయితాబత్తుల ఆనందరావుని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. జనసేన సీనియర్ నాయకులు గ్రామకమిటీ అధ్యక్షులు గూత్తల బోస్, ఉప్పలగుప్తం మండల కాపు అధ్యక్షులు మద్దింశెట్టి సురేష్, సలాది నాగరాజు, అరిగెల నరేష్, మంచెం బుజ్జి, నాగిరెడ్డి నాగబాబు, నాగిరెడ్డి వీర్రాజు, మంచెం బాలకృష్ణ, గనిశెట్టి కిషోర్, చీకట్ల ఏసు, మారిశెట్టి నాని తదితరులు పాల్గొన్నారు.. ఆనందరావు గారు మాట్లాడుతూ తన విజయానికి కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తుపెట్టుకుని వారికి అండగా ఉంటానని అన్నారు.



SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 23 మే 2024






## మైలపల్లి రమణమ్మకి అండగా జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: వైజాగ్, క్యాన్సర్ తో బాధపడుతున్న మైలపల్లి రమణమ్మని వైజాగ్ కె.జి.హెచ్ లో పరామర్శించి ఆ కుటుంబానికి ధైర్యం చెప్పి జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ మరియు పెద్దతీనార్ల జనసేన నాయకులు 50000/- ఆర్ధిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యక్రమ సమన్వయ కమిటీ సభ్యుడు పిక్కి స్వామి, మైలపల్లి గిరీష్, చింతకాయల జగ్గన్నాధరావు, గనగళ్ల వరహాల బాబు, మైలపల్లి నానాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఏవీఎంలు పగలకొట్టిన ఎమ్మెల్యేను కఠినంగా శిక్షించాలి



శతఘ్ని న్యూస్: కృష్ణాజిల్లా, అవనిగడ్డ నియోజకవర్గం, జనసేన పార్టీ కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు మాట్లాడుతూ సోషల్ మీడియాలో మరియు పత్రికల్లో వచ్చిన వార్తల ప్రకారం మాచర్ల నియోజకవర్గం, పాల్వాన్ గేట్ 2002 పోలింగ్ బూత్ లో ఈ నెల 13వ తేదీన పల్నాడు జిల్లా వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్పు మరియు మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అయిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పోలింగ్ బూత్ లోకి ప్రవేశించి అక్కడ ఉన్న ఏవీఎం బాక్స్ నేలకేసి బద్దలు కొట్టి, బయటకు వెళ్లిన సంఘటన ఈరోజు చూస్తుంటే చాలా ఆశ్చర్యంగా ఉంది.మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా, అనాగరిక ప్రపంచంలో ఉన్నామా అర్థం కాని పరిస్థితుల్లో ఈ చర్యలు ఉన్నాయి. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఉండి ప్రభుత్వ విప్పు బాధ్యత వహిస్తున్న ఒక బాధ్యత గల వ్యక్తి ప్రజాస్వామ్యంలో ఇంత రౌడీయిజంగా ప్రవర్తించడం చాలా సిగ్గుచేటు. ఎన్నికలు అయిపోయి తొమ్మిది రోజులు అనంతరం ఈ సీసీ ఫుటేజీ బయటకు రావటం చాలా బాధ కలిగిస్తుంది. ఎందుకంటే ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన ఈ ఎమ్మెల్యే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న విధానం చాలా సిగ్గుచేటు. ఈ ఎమ్మెల్యే చేసిన చర్యకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు, మాజీ మంత్రి పేరు నాని, అదేవిధంగా ప్రభుత్వ సలహాదారుడైన సజ్జల రామకృష్ణారెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ చర్యపైన పోలీసు ఉన్నతాధికారులు మరియు ఎలక్షన్ కమీషనర్ చొరవ తీసుకుని 13వ తారీఖున జరిగిన ఈ సంఘటనను విచారణ జరిపించి, దీనితోపాటు మాచర్ల నియోజకవర్గంలో ఇంకా ఏడు పోలింగ్ బూతులలో ఇలాంటి చర్యలు జరిగినవి అని వార్తలు వస్తున్నాయి. అసలు ఆరోజు జరిగిన ఈ సంఘటనను అక్కడ ఉన్న పోలింగ్ బూత్ అధికారులు ఎందుకు కంప్లైంట్ ఇవ్వలేదు? ఈ కోణంలో కూడా విచారణ జరిపి వారి పైన కూడా కఠిన చర్యలు తీసుకోవాలని,అలాగే హైదరాబాదులో తలదాచుకుంటున్న మాచర్ల ఎమ్మెల్యే పి.రామకృష్ణారెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని జనసేన పార్టీ తరపున అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాము. భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావతం కాకుండా అధికారులు కఠినమైన చర్యలు తీసుకుని భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి పనులు జరగకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని,అవసరమైతే జ్యూడిషియల్ ఎంక్వయిరీ చేపించి ఈ ఎమ్మెల్యేపై అనర్హత వేటు వేసి, అతని ఎమ్మెల్యే అభ్యర్థిత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. తక్షణం చర్యలు తీసుకోండి, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించండని అన్నారు.



## ఈవీఎం ధ్వంసం సంఘటనలో ఈసీ కఠిన చర్యలు తీసుకోవాలి: పెంటేల బాలాజి

శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట, చట్టాలను కాపాడి, పరిరక్షించాల్సిన బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న నాయకులే ఎన్నికల సందర్భంగా విధ్వంసాలకు పాల్పడటం దారుణమని జనసేన సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ పోలింగ్ సమయంలో జరిగిన అల్లర్లు, హింసపై సిట్ నివేదికలో నివ్వెరపోయే అంశాలు వెలుగు చూస్తున్నాయని వివరించారు. ఎన్నికల సమయంలో కొంతమంది పోలీసు అధికారులు, పోలింగ్ అధికారులు అధికార పార్టీకి కొమ్ముకాశారన్న ప్రతిపక్షాల ఆరోపణలు నిజమయ్యాయని పేర్కొన్నారు. ఎమ్మెల్యే, మాచర్ల వైకాపా అభ్యర్థి రామకృష్ణారెడ్డి పోలింగ్ రోజున రెంటచింతల మండలం పాల్వాయిగేట్ పోలింగ్ కేంద్రం 202లోని బూత్‌లోకి అనుచరులతో వెళ్లి ఈవీఎంను నేలకేసి కొట్టి ధ్వంసం చేయడం సీసీ కెమెరాలో బహిర్గతమైందన్నారు. దీంతో పాటు పలు ప్రాంతాల్లో వైసీపీ నాయకులు, కార్యకర్తలు బరితెగించారని, అక్రమంగా ఓటు వేసుకునేందుకు కూటమికి చెందిన నాయకులు, కార్యకర్తలపై దాడులు చేశారని వెల్లడించారు. అధికారులు పక్షపాతంగా వ్యవహరించి, అధికార పార్టీ నేతలపై ఎటువంటి కేసులు నమోదు కాకుండా చేశారని, ప్రశ్నిస్తే ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలపై కేసులు నమోదు చేశారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని పరిక్షించాల్సిన ప్రభుత్వ అధికారులు ఇలా ప్రవర్తించారు కనుకనే ఈసీ పలువురిపై వేటు వేసిందన్న విషయాన్ని గుర్తు చేశారు. ఈవీఎం ధ్వంసం చేసిన ఘటనను దృష్టిలో పెట్టుకుని అక్కడ విధి నిర్వహణలో ఉండే పోలీసులు వెంటనే ఎమ్మెల్యేను అదుపులోకి తీసుకుని అరెస్టు చేయాల్సి ఉండగా భయంతో అధికారులు వదిలివేశారని తెలిపారు. పోలింగ్ బూత్‌లోకి అనుచరులతో వెళ్లడమే నేరమని, ఆయన అలా వెళుతుంటే వెంటనే అక్కడ ఉన్న పీవో అరెస్టుకు ఆదేశించాల్సి ఉండగా అటు పోలీసులు ఇటు పీవో ఎవరికివారు భయపడి మిన్నకుండిపోయారని తెలిపారు. సూక్ష్మ పరిశీలకులు సైతం జిల్లా ఎన్నికల పరిశీలకుని దృష్టికి ఈ విషయాలు తీసుకెళ్లి వెంటనే ఆ ఈవీఎంను పరిశీలించేలా చేయాలని అది కూడా జరగలేదన్నారు. సిట్ దర్యాప్తు చేసే వరకు ఘటన వెలుగులోకి రాలేదన్నారు. ఈ వీఎం ధ్వంసం ఘటనకు కారకుడైన ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులోనూ ఇలాంటి సంఘటనలు పూనరావృతం కాకుండా చర్యలు ఉండాలన్నారు. కౌంటింగ్ విషయంలోనూ అల్లర్లు జరిగే ప్రాంతాల్లో గట్టి భద్రతా ఏర్పాట్లు చేయాలని, సామన్య ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వ్యవహరించాలని బాలాజి కోరారు.

## డా.పసుపులేటి హరిప్రసాద్ కు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన ఏపీ శివయ్య




శతఘ్ని న్యూస్: తిరుపతి, జనసేన పార్టీ పీఏసీ సభ్యులు మరియు ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ని ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి ఏపీ శివయ్య మంగళవారం జనసేన పార్టీ ఆఫీసులో కలిసి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## శ్రీలక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: నెల్లూరు రూరల్, దేవరపాలెం వేదగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా జనసేన మద్దతుదారు మావిళ్ళ భార్గవ్ మరియు ఇతర జనసైనికులు కలిసి మంగళవారం స్వామివారిని దర్శనం చేసుకుని ప్రజా ప్రభుత్వం ఏర్పడి అంతా మంచే జరగాలని రానున్న రోజుల్లో ప్రతి పల్లెకు జనసేనాని ఆశయాలను తీసుకెళ్లాల్సిందిగా జనసేన పార్టీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ వారి కుటుంబ సభ్యుల, గ్రామస్థుల మద్దతు కోరడం జరిగింది.

## ఎమ్మెల్యే రామకృష్ణ రెడ్డిని అరెస్టు చేయాలి: వబ్బిన సన్యాసి నాయుడు

శతఘ్ని న్యూస్: శృంగవరపు కోట, ఈవిఎం ధ్వంసం చేసిన మాచర్ల ఎమ్మెల్యే రామకృష్ణ రెడ్డిని అరెస్టు చేయాలి. సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ రాష్ట్ర అధికార ప్రతినిది వబ్బిన సన్యాసి నాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంగా మాచర్ల వైసీపీ ఎంఎల్ఏ అభ్యర్థిగా ఉన్న, ప్రస్తుత ఎంఎల్ఏ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి 202 పోలింగ్ కేంద్రంలోని ఈవిఎంను ధ్వంసం చేసినందుకు వెంటనే అరెస్టు చేయాలి అని ఎన్నికల సంఘం ప్రధాన అధికారి ముకేష్ కుమార్ మీనా, డిజిపి హరీష్ కుమార్ గుప్తా కు సౌత్ ఇండియా కాపు అసోసియేషన రాష్ట్ర అధికార ప్రతినిధి వబ్బిన సన్యాసి నాయుడు విజ్ఞప్తి చేశారు. మాచర్ల నియోజకవర్గంలో 7 చోట్ల ఈవిఎంలను వైసిపి గుండాలు ధ్వంసం చేశారు అని సన్యాసి నాయుడు పేర్కొన్నారు. జగన్ పాలన అంతా నేరాలు, ఘోరాలు, కబ్జాలతో 5 సంవత్సరాలు పూర్తి అయ్యింది అని, పోలీసు అధికారులు కొందరు వైసిపి కార్యకర్తలు లాగా పని చేసారు అని, ఎన్నికలు హింసలో పాల్గొన్న 5000 మంది వైసిపి రౌడీలు పైన 307 సెక్షన్ ప్రకారం కేసులు నమోదు చేయాలని సన్యాసి నాయుడు డిమాండ్ చేశారు. ఒక క్రిమినల్ సీఎంగా ఉంటే రాష్ట్రం 100 సంవత్సరలకు కూడా అభివృద్ధి చెందదు అని సన్యాసి నాయుడు తెలిపారు. ఎన్నికల సంఘం యుద్ధ ప్రాతిపదికగా నేరస్తులను అరెస్ట్ చేసి, సహకరించిన పోలీస్ అధికారులను పూర్తిగా ఉద్యోగం నుంచి తొలగించి, రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడాలి అని సన్యాసి నాయుడు పేర్కొన్నారు. ఎన్నికల సంఘమే ఆంధ్రప్రదేశ్ కు శ్రీరామ రక్ష అని సన్యాసి నాయుడు తెలిపారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

గురువారం, 23 మే 2024



ROii Group
98919 98619
REFURBISHED LAPTOPS FOR SALE
16-02-107, 3RD FLOOR S S COLONY, NEAR JNTU METRO STATION, BESIDE HIGHWAY BAR AND RESTURANT, HYDER NAGAR, KUKATPALLY, HYDERABAD, TELANGANA 500072